ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు



దోన్‌పాల్‌లో పూజలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సునీల్‌రెడ్డి దంపతులు



బాల్కొండ మండలం కిసాన్‌నగర్‌లో పూజలు నిర్వహిస్తున్న పండితులు



ఆర్మూర్ పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టపై పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి



కమ్మర్‌పల్లి పాటి హనుమాన్ ఆలయంలో..



పడగల్‌లో శ్రీరామ రథానికి జలాభిషేకం చేసేందుకు నీటిని తీసుకెళ్తున్న మహిళలు

సాక్షి, నెట్‌వర్క్: శ్రీరామ నవమి వేడుకలు ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో బుధవారం ఘనంగా జరిగాయి. గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఊరురా మండపాలు వేసి శ్రీ సీతారాముల కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. ఆయా ఆలయ, గ్రామ కమిటీల ఆధ్వర్యంలో చలువ పందిళ్లు వేసి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వేడుకలను తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భీమ్‌గల్, మెండోరా మండలం పోచంపాడ్‌లో ఉన్న కోదండ రామాలయంలో ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి దంపతులు, మోర్తాడ్ మండలం దోన్‌పాల్‌లో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సునీల్‌రెడ్డి దంపతులు, ఆర్మూర్‌తో పాటు మచ్చర్ల, దేగాంలోని రామాలయంలో ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి, ఆర్మూర్‌లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.



రెంజల్ మండలం తాడ్‌బిలోలిలో..



నందిపేటలో..



కొటార్మూర్‌లో నిర్వహించిన వేడుకల్లో హనుమాన్ దీక్షాపరులు



నవీపేట మండలం అంజుమాన్‌ఫారమ్‌లో..



రెంజర్లలో స్వామి వారి కల్యాణం నిర్వహిస్తున్న పండితులు



చేపూర్‌లో పూజలు చేస్తున్న భక్తులు



పోచంపాడ్ రామాలయంలో ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి దంపతులు



కోటగిరి మండలం ఎక్లాస్‌పూర్ క్యాంపులో..



ఎడపల్లి మండలం పోచారంలో..



మాక్లూర్ రామాలయంలో..



బోధన్ మండలం పెగడపల్లిలో

క్లుప్తంగా

విగ్రహ ప్రతిష్ఠాపన



బోధన్‌రూరల్: ఎరాజ్‌పల్లిలో గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని బోయి కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ శివారులోని చెరువు కట్టపై నూతన నిర్మించిన గంగమ్మ తల్లి ఆలయంలో బుధవారం వేద పండితుల మంత్రోచ్ఛరణలతో విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సుట్టాకుల సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు కర్రోల చిన్న లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి పోతుల లక్ష్మణ్, సభ్యులు మదారి, శంకర్, గాలయ్య, సతీశ్, సాయి పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ



బోధన్‌టౌన్: పట్టణ కేంద్రంలోని రామాలయంలో ఈ నెల 23న విశ్వ హిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో నిర్వహించే వీర హనుమాన్ విజయయాత్ర పోస్టర్లను మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మాశరత్‌రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ విజయ యాత్ర మారుతి మందిరం నుంచి ప్రారంభం అవుతుందని విశ్వహిందూ పరిషత్ ప్రతినిధి కోటేశ్వర్‌రావు తెలిపారు. కార్యక్రమంలో ప్రతినిధులు కృష్ణ, శివకుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు



నందిపేట్: మండల కేంద్రంలోని శ్రీ కేదారీశ్వర ఆశ్రమంలో సాయిబాబా జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పలు గ్రామాల నుంచి వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కొల్‌పూర్‌లో హోమం



నందిపేట్: మండలంలోని కొల్‌పూర్‌లో ఉన్న శ్రీభూమయోగేశ్వర ఆశ్రమంలో తొమ్మిది రోజులుగా నిర్వహిస్తున్న వసంత నవరాత్రి ఉత్సవాలు బుధవారం ముగిశాయి. ఆలయంలో భక్తులు పూర్ణాహుతి హోమం, కలశ పూజలు చేశారు. కార్యక్రమంలో ఆశ్రమ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.


నేడు పట్టాభిషేకం

బోధన్‌టౌన్: పట్టణ కేంద్రంలోని రామాలయంలో గురువారం ఉదయం శ్రీరామ పట్టాభిషేకం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఏడాది సీతారాముల కల్యాణం మరుసటి రోజు ఆలయంలో స్వామి వారి పట్టాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

బాల్కొండ: మండలంలోని బోదెపల్లిలో ఆగ్రో ఫార్మర్స్ కో–ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నోముల రవి, బీజేపీ జిల్లా నాయకుడు నాగుల పల్లి రాజేశ్వర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీ ఎంపీ అభ్యర్థిగా డొంకేశ్వర్ వాసి



డొంకేశ్వర్: నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిని ధర్మ సమాజ్ పార్టీ డిక్లేర్ చేసింది. డొంకేశ్వర్ మండల కేంద్రానికి చెందిన కండెల సుమన్ ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ ప్రకటించారు. ఈ మేరకు బుధవారం సుమన్‌కు బీఫారాన్ని కూడా అందజేశారు. సుమన్ ఇప్పటికే పార్టీ జిల్లా అధ్యక్షుడిగా పని చేస్తున్నారు. ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయడంపై గ్రామస్తులు సుమన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

డిచ్‌పల్లిలో వైద్య శిబిరం

డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని సీఎంసీలో బుధవారం సీఎస్‌ఐ మెదక్ డయాసిస్ సహకారంతో హ్యాండ్ ఆఫ్ హోప్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటి సమస్యలున్న వారికి అద్దాలు ఉచితంగా అందజేశారు. వైద్యశిబిరాన్ని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సందర్శించారు. గురువారం కూడా వైద్య శిబిరం కొనసాగుతుందని రోగులు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. శిబిరంలో వైద్యులు జేమ్స్, భక్తసింగ్, వాసవి, సంధ్యారాణి, స్వరూప్ కుమార్, ఆసిఫ్, జవహర్ కెన్నడి, జయరాజ్ సిబ్బంది ఉన్నారు.

సెలవుల్లో తరగతులు నిర్వహించొద్దు

నిజామాబాద్‌అర్బన్: వేసవి సెలవుల్లో ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలు, పాఠశాలల నిర్వాహకులు తరగతులు నిర్వహించొద్దని, ఒకవేళ నిర్వహిస్తే విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ నగర అధ్యక్షులు గణేష్ డిమాండ్ చేశారు. నగరంలోని సంఘ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నాయని, నిబంధనలు పాటించకుండ కొనసాగుతున్నాయన్నారు. సంఘ ప్రతినిధులు ఆజాద్, కార్తీక్, అభిలాష్, ఆకాష్ పాల్గొన్నారు.

యథేచ్ఛగా కల్లు విక్రయాలు



కళ్యాపూర్‌లో తెరిచి ఉన్న కల్లు బట్టి

రెంజల్: మండలంలో కల్లు ముస్తేదారులు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారు. శ్రీరామ నవమి రోజున బుధవారం ఉదయం నుంచి గురువారం ఉదయం వరకు కల్లు విక్రయాలు చేపట్టవద్దని జిల్లా పోలీస్ శాఖతో పాటు ఎక్సైజ్ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేసింది. ఇది పట్టని కల్లు ముస్తేదారులు మండలంలోని రెంజల్, కళ్యాపూర్, కందకుర్తి, బోర్గాం, సాటాపూర్, దూపల్లి, కూనేపల్లి గ్రామాల్లో మధ్యాహ్నం వరకు కల్లు విక్రయాలు చేపట్టారు. సాయంత్రం దుకాణాలు మూసిసి వెనుక భాగం నుంచి కల్లు అమ్మకాలు నిర్వహించారు. ఈ విషయమై బోధన్ ఎక్సైజ్ సీఐ వివరణ కోరగా కల్లు విక్రయాలు చేపట్టిన విషయం తమ దృష్టికి రాలేదని ఎవరైనా ఫిర్యాదులు చేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు.

పతంజలి యోగా సమితి ఆధ్వర్యంలో హోమం



హోమం నిర్వహిస్తున్న యోగా సమితి సభ్యులు

రుద్రూర్: మండల కేంద్రంలోని పతంజలి యోగా భవనంలో సన్యాసి దివస్‌ను పురస్కరించుకుని బుధవారం హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా సమితి తెలంగాణ సోషల్ మీడియా కన్వీనర్ డాక్టర్ మహజన్ విశ్వనాథ్ మాట్లాడుతూ.. 1995లో శ్రీరామనవమి రోజున స్వామి రాందేవ్ మహరాజ్ సన్యాసి దీక్ష తీసుకున్నారని అన్నారు. ఆయుర్వేద ధర్మాన్ని కాపాడేందుకు మల్టీ నేషనల్ కంపెనీలతో పోరాడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో యోగా సమితి అధ్యక్షుడు కేవీ మోహన్, ఎన్ బాల్‌రాజ్, పురుషోత్తం, శ్రీనివాస్, శంకర్, పుట్టి ప్రకాశ్, ప్రవీణ్, రాములు, ఇందూర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు గుణపాఠం చెబుతాం



సమావేశంలో మాట్లాడుతున్న మైలారం బాలు

పెర్కిట్: లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఒక్క టికెట్ కేటాయించ లేదని ప్రశ్నించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని ఎమ్మార్పీఎస్ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి మైలారం బాలు అన్నారు. మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బాలు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ఉందంటున్న సీఎం రేవంత్‌రెడ్డి అధికారంలో ఉన్నపుడు పార్లమెంట్‌లో ఎందుకు బిల్లు ప్రవేశ పెట్టలేదో చెప్పాలన్నారు. సమావేశంలో నాయకులు శ్యామ్, నాగం ప్రదీప్, గుముటు పద్మ, సంకెపల్లి విప్లవ్, తరుణ్, గణేశ్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



బోధన్‌లోని ప్రభుత్వ ఆస్పత్రిలో అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది

నందిపేట్/ ఆర్మూర్‌టౌన్/ బోధన్‌టౌన్: అగ్ని ప్రమాదాలు జరుగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని నందిపేట అగ్నిమాపక కేంద్రం అధికారి మధుకర్ సూచించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం నందిపేట్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో పాటు స్థానిక సుఖీభవ ఆస్పత్రిలో అవగాహన సదస్సులు నిర్వహించారు. అగ్రి ప్రమాదాలు చోటుచేసుకోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఫైర్‌స్టేషన్ సిబ్బంది సుధాకర్, సూరజ్, డ్రైవర్ ఎండీ షఫీ, హోంగార్డు రఘు తదితరులు పాల్గొన్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లో ఉన్న ఎంజే ఆస్పత్రిలో అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా పలు డెమో కార్యక్రమాలు నిర్వహించారు. అగ్ని ప్రమాదాలపై ప్రజలు తగిన జాగ్రత్తలు వహించాలని అగ్నిమాపక శాఖ అధికారి మధుసుధన్‌రెడ్డి సూచించారు. అగ్ని ప్రమాదాలు సంభవిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలను డెమో, కరపత్రాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు. బోధన్ పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో అగ్ని ప్రమాదాలు సంభవిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అగ్నిమాపక శాఖ సిబ్బంది మాక్ డ్రిల్ నిర్వ హించి అవగాహన కల్పించారు. ఇంట్లో గ్యాస్ సిలిండర్ లీకేజీ అయితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారి గంగాదాస్, సిబ్బంది నర్సయ్య, వారిస్ అహ్మద్, అబ్దుల్ రషీద్ పాల్గొన్నారు.



ఆర్మూర్‌లో అవగాహన కల్పిస్తున్న అధికారులు



నందిపేటలో అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

రోడ్డును ఆక్రమించి ర్యాంపు నిర్మాణం

– ఇబ్బందుల్లో కాలనీవాసులు



రెంజల్: మండల కేంద్రంలోని 5వ వార్డులో ఓ వ్యక్తి పంచాయతీ రోడ్డును ఆక్రమించి ర్యాంపు నిర్మించడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు కాలనీవాసులు పేర్కొంటున్నారు. ఈ విషయమై గత నెలలో పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని కాలనీవాసులు, మాజీ వార్డు సభ్యుడు చిలుక అశోక్ పేర్కొన్నారు. అసలే ఇరుకు రోడ్డు ఆపై రోడ్డును ఆక్రమించి నిర్మాణం చేపట్టడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇదేంటని ప్రశ్నించిన వారిపై సదరు వ్యక్తి బెదిరింపులకు పాల్పడుతున్నట్లు కాలనీవాసులు పేర్కొంటున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి రాజేందర్‌రావును వివరణ కోరగా రోడ్డును ఆక్రమించి ర్యాంపు నిర్మాణం చేపట్టిన వ్యక్తికి ఇప్పటికే మూడు నోటీసులు అందించామన్నారు. ఈ నెల 22వ తేదీ వరకు సదరు వ్యక్తి గడువు కోరారని గడువు లోగా తొలగించకుంటే జేసీబీ ద్వారా కూల్చివేస్తామని పేర్కొన్నారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలి



బోధన్: ప్రతి ఏడాది బాసర ట్రిపుల్ ఐటీలో జరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్రతినిధులు డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలో ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ కమిటీ ప్రతినిధులతో బుధవారం సమావేశం నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డికి ఎన్నికలపై ఉన్న శ్రద్ధ ట్రిపుల్ ఐటీ విద్యార్థి ఆత్మహత్యపై లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు నెలలు గడిచినా ఇప్పటి వరకు విద్యాశాఖకు మంత్రిని కేటాయించక పోవడం దారుణమని పేర్కొన్నారు. బోధన్ ప్రాంతాన్ని విద్యా కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మహేశ్, విఘ్నేష్, నాయకులు ప్రశాంత్, రాజేశ్, విష్ణు పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	మైదాన్ (హిందీ)- 10.00, 10.25, లవ్‌గురు (తెలుగు)-01.50 శ్రీరంగనీతులు -7.40 గాడ్జిల్లా ఎక్స్ కాంగ్(3డీ-తెలుగు)-5.00
స్క్రీన్-2 –	టిల్లు స్క్వేర్ (తెలుగు) - 10.00, 4.25, 10.50 ది ఫ్యామిలీ స్టార్ -01.00, 7.25
స్క్రీన్-3 –	బడేమియా చోటే మియా (తెలుగు)- 11.50, 6.30, గీతాంజలి మళ్లీ వచ్చింది - 3.25, 10.05
స్క్రీన్-4 –	గీతాంజలి మళ్లీ వచ్చింది - 10.15, మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు)- 1.20, 10.35 లవ్‌గురు-04.15, 7.25

ఆస్తిపన్నులో ఐదుశాతం రాయితీ

- ముందస్తుగా చెల్లించే వారికి అవకాశం
- ఎర్లీ బర్డ్ స్కీంపై విస్తృత ప్రచారం
- ఈనెల 30 వరకు గడువు



ఆర్మూర్‌టౌన్: ముందస్తుగా పన్ను చెల్లించే వారికి ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందిస్తోంది. ఆస్తి పన్ను రాబట్టేందుకు, మున్సిపాలిటీలకు ఆదాయాన్ని సమకూర్చేందుకు మున్సిపల్ శాఖ ఎర్లీబర్డ్ పథకాన్ని ప్రవేశపెట్టింది. 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈ పథకంలో భాగంగా ముందస్తు పన్ను చెల్లించే వారికి ఐదు శాతం రాయితీ కల్పించింది. ఈ నెల 30 వరకు ఈ పథకం అమలులో ఉంటుంది. ఈ పథకం 2023–24 ఆర్థిక సంవత్స రంలో బకాయిలు లేని వారికి మాత్రమే ఈ అవ కా శం ఉంది. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో సుమా రు 19వేల పైన అసిస్‌మెంట్ ఉన్నాయి. దీంతో ఆస్తి ప న్నుల రూపంలో ప్రతి ఏడాది మున్సిపల్‌కు సుమా రు రూ. ఆరున్నర కోట్లపై డిమాండ్ ఉంది. ఇప్పటి వరకు 5 శాతం వసూలైంది. ఏప్రిల్ నెల ముగిసే వరకు 35శాతం టార్గెట్‌ను రిచ్ అయ్యేవిధంగా ఆర్మూర్ మున్సిపల్ శాఖ కృషి చేస్తోంది. అలాగే కరపత్రాలను ప్రజలకు అందజేస్తు, ప్రధాన కూడలిల వద్ద ఆస్తిపన్నుల్లో రాయితీ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ ఆధ్వర్యంలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తూ విస్తృత ప్రచారాన్ని ఏర్పాటు చేస్తోంది.

సద్వినియోగం చేసుకోవాలి



మున్సిపల్ అభివృద్ధి పథంలో ముందుకెళ్లాలంటే ప్రజల సహకారం ఖచ్చితంగా ఉండాలి. పన్ను లు సకాలంలో చెల్లించి ప్రభుత్వం అందిస్తున్న రాయితీని పొందాలి. ఈనెల 30వ వరకు గడువు ఉంది. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. – రాజు, మున్సిపల్ కమిషనర్, ఆర్మూర్

అభివృద్ధికి సహకరించాలి



ప్రభుత్వం అందిస్తున్న 5 శాతం రాయితీని ప్రజలు వినియోగించుకోవాలి. ప్రజల సహకారంతోనే అభివృద్ధి జరుగుతుంది. ఆస్తిపన్ను చెల్లించి తోడ్పాటును అందించాలి. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలి. – వన్నెల్‌దేవి లావణ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ ,ఆర్మూర్